# ఖరీదైన మనిషి

రచన :
శ్రీమతి రాజేశ్వరీరాణి.

భళ్ళున తెల్లవారవగానే తుళసమ్మ రాత్రి అద్దె ఇంటి చుట్టూ చూడడానికి వీల్లేకపోయిందని చుట్టూరా పరీక్షగా చూస్తూ నిలుచుంది. ఇరుగుపొరుగు ఎలాంటి వాళ్ళో ఇంకా తెలియదు. అంతా మిద్దె ఇళ్ళలాగే వున్నది. చూడడానికి కాస్త సభ్యత, సంస్కారంగలవాళ్ళలా వుంటారు. అంతవరకూ నయం! పుణ్యం అనుకుంటూ ఆమె లోని కొచ్చేసరికి హరి స్నానం చేసి ఎదురయ్యాడు.

"ఏమిటమ్మ నయం, పుణ్యం అంటున్నావు... ఈ లోకాలిటీ నీకు నచ్చుతుందిలే... అంతా ఖరీదైన మనుష్యులే!" అన్నాడు నవ్వుతూ.

"డాబాలు, అవీ బాగున్నాయిరా హరీ... స్వర్గం కాకపోయినా నరకం కాకుంటె చాలు" అన్నది తుళసమ్మ నిట్టూర్చి. అంతకు క్రితం వుండిన అద్దెఇల్లు... ఇరుగుపొరుగుల విచిత్ర మనస్తత్వానికి తట్టుకోలేక తుళసమ్మ అల్లల్లాడి పోయింది. తల్లియాతన, బాధ చూడలేకుండా హరి కొంచెం అద్దె ఎక్కువయినా మంచి ఇల్లు చూసాడు.

అమ్మా! రాధను లేపకూడదూ? అన్ని పనీ నువ్వే చేస్తున్నావు అన్నాడు హరి తలదువ్వుకుంటూ! లేస్తుంది లేరా రాత్రంతా సామాన్లు సర్దింది కదా... అంటూ కాఫీ తెచ్చి ఇచ్చింది. "అబ్బాయీ ఈ రోజుకు టిఫెన్ హోటల్లో చేసెయ్, పెందరాళే మడికట్టుకుని వంట చేస్తాను" అన్నది తుళసమ్మ.

"సరేలేకాని, వీధిలో కూరా, అవి వస్తుంది తీసుకొండి దేవుడి అల్మారాలో పదిరూపాయలుంది" అన్నాడు పేంటు వేసుకుంటూ హరి. ఈలోగా రాధ లేచి మోహం కడుక్కుని కాఫీ కప్పు తెచ్చి కూచుంది.

అన్నాయీ "వచ్చేటప్పుడు మంచి పత్రికలుంటె పట్టుకురా" అన్నది గారాబంగా. సరేలేకాని... అమ్మకు సహాయం చెయ్యి, ఆ స్తమానం పత్రికల తోనే నీకు సరిపోతోంది అన్నాడు హరి కొంచెం కోపంగా. "అబ్బా! ఏం సహాయం చేయాలి, ఏ పదింటికీ వంట వార్పు చేయాలి, వున్నది ముగ్గురు" అన్నది గోముగా రాధ.

"ముగ్గురికి చేయడం ముందు నేర్చుకో తల్లీ... తర్వాత ముప్పై ఇంటికి నువ్వే చేయగలవు" అంటూ వెళ్ళిపోయాడు హరి. ఎందుకే మాటకు మాట ఇస్తావు? వాడేమనుకుంటాడు! అమ్మయ్య... ఇన్నాళ్ళకు ఇల్లు కుదిరింది అన్నది తుళసమ్మ.

ఎక్కడ కుదిరిందమ్మా... రాత్రేగదా వచ్చాము, ఇంకా ఇరుగుపొరుగుల వ్యవహారం ఇంకా తెమల్లేదు... అదిగో అమ్మా ఒకాయన ఇటే వస్తున్నాడు... ఎవరో ఏమో! అన్నది రాధ తొంగిచూచి. తుళసమ్మ కొంచెం ఆసక్తితో కిటికీ నుండి చూచింది సగం నెరసీ-నెరవని తలతో వస్తున్నారు ఒకాయన. తుళసమ్మ పమిటి సర్దుకొన్నది. రాధా లోనికిరా అన్నది కంగారుగా. ఇంకా తలుపువేయలేదు హరి అప్పుడే ఆఫీసుకు వెళ్ళాడు కాబట్టి. "ఎవరండీ!... ఎవరింట్లో" అంటూ ఆయన ఏకానికి లోనికొచ్చాడు, ఎవరు? అని తుళసమ్మ చిన్నగా అడిగింది.

"నమస్కారం! నా పేరు పరమేశ్వరం. రిటైరు తాసీల్దారుని కొత్తగా ఎవరో వచ్చారంటె మా ఆవిడ పరిచయం చేసుకుని రమ్మంది. "మా ఆవిడ కూడ వస్తుందిలే! అన్నట్లు బ్రాహ్మణులా? ఎక్కడనుంచి వచ్చారు? ఏం పని మీ అబ్బాయికి?" అంటూ పరమేశ్వరం అక్కడున్న కుర్చీనలంకరించాడు, చనువుగా.

నమస్కారం అన్నయ్యగారూ! బ్రాహ్మణులమే! రాజాచారి వీధి నుండి ఇక్కడికి మార్చాము మకాము. అబ్బాయికి కలెక్టరాఫీసులో పని అంటూ తుళసమ్మ అంటుండగనే... పరమేశ్వరం మోహం అసహ్యంగా పెట్టి, ఇక చెప్పొద్దు చెల్లెమ్మగారూ! ఆ రాజాచారి వీధిని గురించి నాకు బాగా తెలుసు, అసలు పెద్ద మనుష్యులు వుండేందుకు వీలులేని వెధవ వీధి. మీరు మంచి పని చేసారు. అసలు ఈ కాలనీలో అందరూ పెద్దమనుష్యులే, మంచివాళ్ళు కూడాను. మా వీధిగురించి, మా గురించి మేము చెప్పుకోవడంలో ఏమీ వింత లేదనుకోండి, మాకు

ఇరుగుపొరుగు వారు మంచివాళ్ళుగా వుండాలని వుంది. అయినా మీలాగ ఇల్లు మారుద్దామనే రకం కాదు మేము. స్వంత ఇళ్ళు మావి అన్నాడు అనర్గళంగా.

"అలాగా! మాబోటి తెలియని వారికి మీ బోటి వాళ్ళు చెప్పందే ఏమి తేలుస్తుంది అన్నగారు! మంచిదే మీరు చెప్పింది" అన్నది తులసమ్మ. సాయంత్రం మా ఆవిడ వస్తుందిలే, ఆవిడ ఒక మాదిరి మనిషి...ఏం చేస్తాం!

అన్నిరకాల మనుష్యులూ వుంటారు సృష్టిలో అంటూ వస్తానమ్మా అని అన్నాడు లేచి పరమేశ్వరం. తులసమ్మ ఏదో ఇవ్వపోయింది...కాఫీ ఇస్తానంటావు వద్దంటానా? స్నేహానికి తిన్నటి చిహ్నం కాఫీ, లేక ఏదైనా సరే పానీయం. పట్టుకనిరా... తాగకపోతే చిన్న పుచ్చుకుంటావు అంటూ కూర్చున్నాడు పరమేశ్వరం సొంటి నుండి కాస్త పొడుంతీసి పీలుస్తూ.

తులసమ్మ లోనికి పోయింది. అప్పటికి తన కాఫీ మిగిలివుంది ఇంకా గ్లాస్‌లో. గాధ మోహం చిట్లించి "అమ్మా తొలిరోజే ఈ మర్యాదల్ని చెయ్యకూడదు. వాడుక అయిపోతుంది" అన్నది.

గట్టిగా మాట్లాడకు పాపం పెద్దవారు అంతమటుకు మనల్ని విచారించేవారెవరు ఈ లోకంలో అంటూ కాఫీ తీసుకని పోయింది హాల్లోకి. పరమేశ్వరం భక్తిగా అందుకని తాగాడు.

"మీకు మంచి మనసుందని, మంచివారని, ఈ కాఫీ చెబుతుంది చెల్లమ్మా...అన్నట్లు నేను "హిందూ" పేపరు తీస్తాను, మీ అబ్బాయి ఏం పత్రిక తీస్తాడు. "హిందూ" పేపరు కాకపోతే పత్రికలు మార్చుకోవచ్చు రెండు పత్రికల విషయాల్ని మనం తెల్సుకోవచ్చు మరి రానా చెల్లమ్మా అన్నట్లు...సందేహించకుండా చెప్పండి, నేనలా బజారుకు పోయినపుడు మీకేం కావాలన్నా తెచ్చి పెడతాను. వస్తానమ్మా...తెల్లవారే ఎక్కడికి పోయారంటూ నసుగుడు మొదలు పెడుతుంది మీ వదిన వస్తా అంటు లేచాడు పరమేశ్వరం నమస్కారం చేసి.

"అయ్యో చిన్నదాన్ని నాకెందుకన్నగారూ నమస్కారాలు? మాట సహాయం ఇంతమాత్రం చెయ్యగల వారెవరున్నారు? వదినమ్మను తప్పకుండా పంపండి నేనూ వస్తా" అన్నది.

"నాకు కొంచెం నమస్కారాల పిచ్చి చెల్లెమ్మా... వస్తాను" అని లేచి వెళ్ళిన పరమేశ్వరం వైపు అప్యాయంగా చూస్తూ నిలుచింది తులసమ్మ.

లోపలకొచ్చి తలుపులు వేయవే తెల్లవారే మంచి స్నేహం అంది మంచి స్నేహం అని ఎలా నిర్ణయిస్తావు? పోనుపోను చూద్దువులే! అందరినీ అలా నమ్మరాదు.


LPC



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams: "NAIDUBROS" Phone: Office: 24997 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

## శ్రీవారి ముచ్చట్లు
### (వర్ణచిత్రం)

శ్రీ ఎస్. శ్రీనివాసరావు సమర్పించు: లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్‌వారి "శ్రీవారి ముచ్చట్లు" చిత్రం ఈ నెల 1 వ తేదిన విజయాగార్డెన్స్‌లో పాటల రికార్డింగ్‌తో ప్రారంభమైంది.

ఈ చిత్రంలో, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య, జయప్రద, జయసుధ, మొదలగువారు ముఖ్య పాత్రదారులు.

మొత్తం వున్న 7 పాటలలో 3 పాటలు, అక్కినేని జయసుధల పైనా, 3 పాటలు, అక్కినేని-జయప్రద పైనా, ఒక పాటను, అక్కినేని-జయప్రద-జయసుధల పైనా చిత్రీకరిస్తారు.

ఈ నెలాఖరులో కాశ్మీర్ మరియు అన్నపూర్ణా స్టుడియోస్‌లో మూడు శెడ్యూల్‌తో షూటింగ్ పూర్తి చేసుకుని డబ్బింగ్, రీరికార్డింగ్ పూర్తిచేసి ఈ డిసెంబరులోనే ఆంధ్రప్రేక్షకులకు ఈ చిత్రాన్ని అందించాలని శ్రీమతి ఎస్. ఆర్. అనూరాధాదేవిగారు సంకల్పించారు.

ఈ చిత్రానికి మరొక విశేషమేమంటె, కథ-స్క్రిన్ ప్లే-మాటలు-పాటలు-దర్శకత్వం వీటి భాద్యతలన్నీ దాసరి నారాయణరావుగారే వహిస్తారు.

సంగీతం: చక్రవర్తి; కెమెరా: సెల్వరాజ్; ఎడిటింగ్: కృష్ణ; ఆర్ట్: భాస్కరరాజు; స్టిల్స్ మోహన్‌జీ జగన్; పబ్లిసిటి: గంగాధర్; ప్రెస్‌రిలేషన్స్; శ్రీ శ్రీనివాస్.

—ఎ. ఆర్. రామప్రసాద్, బి.కామ్.

అక్కడ "దొరికింది ఒక ఆండాళమ్మ ... ఇక్కడ దొరికాడు ఒక పరమేశ్వరం!" అన్నది రాధా మోహం చిట్లించి.

"వూరుకో రాధా! ఇరుగు పొరుగు అంటె ఇంతే మరి! అందరినీ అనుమానిస్తె ఎలా" అన్నది కోపంగా. రోజులు గడుస్తున్నది. తులసమ్మకు కాలని బాగా నచ్చింది. చాలా మందికి స్వంత ఇండ్లున్నవి. అందరూమంచి వాళ్ళగానే కనపడ్డారు. పరమేశ్వరం సహాయం ఆడపాతడపా తులసమ్మ ఆశిస్తూనే వుంది. పరమేశ్వరం భార్య రామమ్మ కూడా బాగా పరిచయమయ్యింది.

ఒక రోజు హరి ఆఫీసుకు పోతూ, అమ్మా! నా వాచేది? అన్నాడు పెద్దగా! రాధా! అన్నయ్య వాచి వెతికి ఇవ్వవే అని కేకేసింది ఏదో పని తొందరలో వుండి తులసమ్మ

"ఎన్ని మార్లు చెప్పనమ్మా! నావాచిని రాధనీ కట్టునోవద్దని, దాని కొకటి లేడీస్ వాచి కొని పెట్టాలి" అన్నాడు హరి. ఇక్కడే పెట్టానన్నయ్యా, నిన్న సినిమా నుంచి వచ్చి అని దేవులాడసాగింది రాధ కంగారుగా!

"సరె వెతికి పెట్టు" అంటూ వెళ్ళిపోయాడు ఆఫీసుకు హరి.

"ఏమే! దొరికిందా" అని అడిగింది తులసమ్మ పని పూర్తి చేసుకుని వచ్చి రాధని. "లేదమ్మా నిన్న ఇక్కడే పెట్టాను" అన్నది రాధ వెతుకుతూ. ఎవరొచ్చారిక్కడకు?...అన్నట్టు ఆ పరమేశ్వరం మామయ్య వచ్చి పోయాడుగా? అన్నది రాధ వెతకడం ఆపి.

"చాలుగా నీ తెలివి! సరిగ్గా వెతుకు" అన్నది కోపంగా "ఇంకేం వెతకడం తల్లి...పోయింది! వాచి పోయింది" అంటూ విచారంగా కూచుంది రాధ తల పట్టుకొని. ఎందుకలా నోరు చెడుపుకుంటావు? రోజూ రావడం లేదూ మామయ్య? నువ్వే ఎక్కడ పెట్టినావో మెల్లిగా వెతుకు అన్నది కోపంగా.

"అదిగో మళ్ళీవస్తున్నాడు మామయ్య" అంటూ లోనికి చిరాగ్గా వెళ్ళిపోయింది రాధ.

"చెల్లెమ్మా! వెండిగిన్నె కాస్త ఇలా ఇవ్వు" ఏమీ అనుకోకేం! నువ్వు ఎలాగూ సాయంత్రం తెచ్చి ఇస్తావు. కాని అవుసరం వచ్చింది అంటూ పరమేశ్వరం అనేసరికి తులసమ్మ తెల్లపోయింది.

"అడేనమ్మా నిన్నసాంబారు ఇచ్చింది మీ వదినమ్మ నేను చెప్పానుగా అది ఒక మాదిరి మనిషి అని. ఒకసారి ఏం చేసిందో తెలుసా? దానిలో పనిమనిషికి అన్నం పెట్టి ఇచ్చింది. అది మంచిది గనుక తెచ్చిఇచ్చి నాతో చెప్పిందమ్మ. "ఇలా వెండిగిన్నె ఎవరికైనా ఇచ్చి నామీద పడకండి బాబూ! అమ్మగారికి బొత్తిగా జ్ఞాపకశక్తి లేదు" అంటూ. అంటే నీ విషయంలో అలా కాదనుకో...అన్నాడు పరమేశ్వరం కూర్చుంటూ!

"నిన్న సాంబారు నేను ఇచ్చిన స్టీలు గిన్నెలోనే ఇచ్చింది. గోంగూర పచ్చడి మాత్రం స్టీలు గిన్నెలో ఇచ్చిందన్నయ్యా, వెండిగిన్నె నాకివ్వలేదే" అని అన్నది తులసమ్మ ఆశ్చర్యంగా.

పరమేశ్వరం చూచాడు. "ఇదిగో చెల్లమ్మా! నేను మంచి వాళ్ళకు మంచివాణ్ణి... చెడ్డ వాళ్ళకు చెడ్డవాణ్ణి. వదినమ్మ శాస్త్రకల తిక్కదని నువ్వు ఇలా చెయ్యకు. వెండిగిన్నె నేనీకిచ్చింది. నా కండ్లారా నేను చూసాను తీసుకునిరా" అని అన్నాడు అధికారంగా!

ఈ మాటలు వింటూన్న రాధకు వళ్ళు మండిపోయింది. తులసమ్మ అర్థంకాక చూస్తూ నిలబడిపోయింది బొమ్మలా.

మావయ్యగారూ! మా అమ్మ మీద మీ ఆవిడకు నమ్మకములేక స్టీలుగిన్నెలోనే గోంగూర పచ్చడి ఇచ్చింది కాని, వెండిగిన్నెలో కానేకాదు అని కోపంగా అంది రాధా.

"నువ్వూరుకో మీ అమ్మ తెచ్చింది" ఏదో మంచి కుటుంబమని అనుకున్నాము. "మీ రంగు ఇప్పుడే తెలిసింది. ఇంత అద్దె ఇచ్చుకుని ఇక్కడకు వచ్చారంటె అన్నీ అర్థమైంది. పైకి సభ్యత, సంస్కారవంతులుగా కనపడుతూ ఇదా చెయ్యడం? సిగ్గులేదూ? వెండిగిన్నె నేంచేసారో చెప్పండి" అంటూ పరమేశ్వరం నిప్పు మీద కోతిలా ఎగురుతున్నాడు.

తులసమ్మకు తల పగిలిపోతున్నది. అన్నయ్యా... వెళ్ళి వదిననడుగుదాం రండి అన్నది కండ్ల నీరింకించుకుని. "అన్నయ్య వాచీపోయినందుకు మేము ఏడుస్తూంటె మీరు వెండిగిన్నె దొంగతనం మా మీద పెడతారా? అసలు నువ్వే ఎత్తుకునిపోయావు, తెల్లారే సరికి హాజరు అవుతావు, నువ్వేదొంగ, ఆ వాచీని నువ్వే దొంగిలించావు. దాన్ని కప్పిపుచ్చేందుకు ఈ వెండిగిన్నె నాటకమాడుతున్నావు" అని రాధా కోపంగా అరిచింది.

ఎంతమాటన్నావమ్మా... నా సర్వీసులో ఇంత మాట పడలేదు. వాచి దొంగతనం నామీద పెడుతావా? ఎంత ధైర్యమే నీకు అని పరమశివం పదిమందిని పిలిచి న్యాయం అడిగిస్తాను. నా మంచి, నీ మంచి బయట పడుతుంది, అంటూ పెద్దగా కేకలేస్తూ రాధను కొట్ట వచ్చాడు.

ఆ కేకలకు ఇరుగు పొరుగు ఎవరి వాకిళ్ళ దగ్గర వాళ్ళు వచ్చి నిలబడ్డారు తమాషా చూడ్డానికి. ఈ దొంగ ఆటల్ని కట్టిపెట్టి సాయంత్రం లోపల వెండిగిన్నె మా ఇంటికి అప్పచెప్పండి లేదా నా తడాఖా చూపిస్తాను అని అరుస్తూ పరమశివం వెళ్ళిపోయాడు.

తులసమ్మ ఏడుస్తూ కూచుంది. రాధ గొణుగుతూ కూర్చుంది. ఆ కాలనీలో పరిచయమైన వాళ్ళు కూడా రాలేదు, అసలు విషయ మేమిటో తెలుసుకునేందుకయినా.

"డాబాలూ, మేడలూ అన్నావమ్మా...గుడిశెలు, పెంకుటిల్లు వాళ్ళే నయం! కనీసం జగడం వేసినప్పుడైనా సానుభూతి చూపేందుకు వస్తారు. ఈ డాబాలూ మేడల్లోని పెద్దవాళ్ళు రారమ్మా...అసలు ఆ పరమేశ్వరం ఇంట్లో వెండిగిన్నె వుందా అని అడుగు...అంతా అపద్ధం! అన్నయ్య వాచీ తస్కరించాడు ఆ ముసిలోడు" అని రాధ ఏదేదో పిచ్చిగా వాగుతోంది. ఆ మాటల్లో "నిజం" లీలగా తులసమ్మకు తెలియక పోలేదు.

"పోతేపోయింది నా వెండిగిన్నె, నాకు పరువు ముఖ్యం! అంతమాట అన్నది ఆ పిల్ల...వాళ్ళని ఇల్లు తక్షణం ఖాళీ చేయించు" అని పరమేశ్వరం తులసమ్మ వాళ్ళకు ఇల్లు అద్దెకిచ్చిన పీతాంబరానికి చెప్పాడు సాయంత్రం వచ్చి మీను చెప్పినట్టె తులసమ్మను ఇల్లు ఖాళీ చేయమంటాను, వారిచ్చిన రెండువేలు అడ్వాన్సు వారికి ఇవ్వాలి కదా? గాబట్టి దయచేసి రెండు వేలు మీరివ్వండి అని పీతాంబరం పరమేశ్వరాన్ని అడిగాడు. ఆ మాటవిని తులసమ్మ, రాధా గట్టిగా నవ్వారు. ఇది చూచిన పరమేశ్వరం తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు అవమానంతో.

"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188